www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 8 అక్టోబర్ 2023



బాబుకు మద్దతుగా 'కాంతితో క్రాంతి'

నెల్లూరు :టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కోసం నగరంలో నిరసన కార్యక్రమాలు కొన సాగుతున్నాయి. నారా లోకేష్ పిలుపు మేరకు నగరంలో కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీమంత్రి నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నగర వ్యాప్తంగా కొనసా గాయి. 16వ డివిజన్ గుర్రాల మడుగు సంఘంలో 5 నిమిషాల పాటు లైట్లు ఆపిన టిడిపి నేతలు,కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి ఏపీలో అంధకారం నెలకొందని సింబాలిక్‌గా నిరసన తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.పుట్ట అజయ్, పెనుబర్తి సాయిరాం మురళి మోహన్, గురు, మస్తానయ్య, రాజు, ఆనంద్, మల్లి, ముత్తుకూరు సాయి, గౌస్ బాషా, కష్ణ , మంజుల, శాంతి, కాకు. విజయమ్మ, వేణు మాధవి,హనీఫ్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల కాంతి చూపుతున్న దృశ్యం

పొదలకూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం..

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరులో త్వరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో శనివారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను జెడ్‌పి ఛైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో రూ. 20 లక్షలతో కళాశాలకు ప్రహరీ కట్టించినట్లు తెలిపారు. కళాశాల ఆవరణంలో వాకింగ్ ట్రాక్ కావాలని కోరుతున్నారన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శనివారం పొదలకూరు పట్టణంలో పర్యటించి వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. తొలుత ఆయన పట్టణంలోని రామనగర్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆయన తండ్రి, సీనియర్ రాజకీయ నేత,స్వర్గీయ కాకాణి రమణారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యానికి సంబంధించిన పరికరాలను ప్రారంభించారు. పట్టణ ంలోని ఏసీ కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు ప్రారం భోత్సవం జరిపారు. పొదలకూరు జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లికా చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసుల రెడ్డి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. రమణారెడ్డి, కోనం చిన్న బ్రహ్మయ్య, వేణు%శీ%బాక చంద్రశేఖర్ రెడ్డి, సోమా అరుణ ,బి. సురేష్ కుమార్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, సోమా భాస్కర్, ఎం. శేఖర్, వేణుగోపాల్ రెడ్డి, పొదలకూరు తాసిల్దార్ వీర వసంత్ కుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులే కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులదే కీలక పాత్రని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని కస్తూరిభా కళాక్షేత్రంలో నగరం, రూరల్ నియోజ కవర్గాలకు సంబంధించిన బిఎల్ఒలు, సూపర్‌వైజర్లు, ఎఇఆర్‌ఒ, ఇఆర్వోల కు నిర్వహించిన స్పెషల్ సమ్మరి రివిజన్ -2024 వర్క్ షాప్ లో కలెక్టర్ పాల్గొని మార్గనిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగులు నూతనంగా నియ మించబడినందున, వారికి ఎన్నికల ప్రక్రియలో అవగాహన కల్పించేందుకు ఇటువంటి వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులుగా ఎన్నికల క్రతువులో పాల్గొనడం గౌరవంగా భావించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ప్రతి ఉద్యోగి భారత ఎన్నికల సంఘం కనుసన్నల్లో ఉంటారనే విషయం గమనిం చాలన్నారు. వర్క్‌షాపులో నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్‌ఒ వెంకట నారాయణమ్మ, ఆర్డిఒ మలోల ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

అధికారులకు కలెక్టర్ సూచనలు

ఎన్నికల ప్రక్రియలో వినియోగించే ఈవిఎంలు, వి వి ప్యాట్లీ తనిఖీ పకడ్బంధీగా చేపట్టాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆర్‌డొ కార్యాలయంలో ఈవీఎంలు, వి వి ప్యాట్లు మొదటి స్థాయి తనిఖీపై సంబంధిత ముఖ్య అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎస్ పి డాక్టర్ కె తిరుమలేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మానాద్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, డిఆర్‌ఓ వెంకటనారాయణమ్మ, ఈవీఎంల నోడల్ అధికారి సుధాకర్ రావు , ఎ ఎస్ పి హిమవతి, ఆర్డిఓ మాలోల, జిల్లా ఫైర్ ఆఫీసర్, వి శ్రీనివాస్ రెడ్డి, డిఎంహెచ్ఒ పెంచలయ్య, ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ విజయన్ ,తాసిల్దార్ నిర్మలానంద బాబా పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు కలెక్టర్లు ప్రత్యేక దష్టి సారించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి సుస్థిర అభివద్ధి లక్ష్యాలు- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు, ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం - ప్రభుత్వ పథకాలు, బాల్య వివాహాల నిరోధక చర్యలు, పాఠశాల విద్య, స్కిల్ డెవలప్మెంట్, హౌసింగ్, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో అమలు, మనబడి నాడు -నేడు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాలలో భాగంగా 10-19 వయస్సు గల పిల్లలకు, 15-49 వయస్సు గల గర్భిణులకు ప్రతి నెల వైద్య పరీక్షలు జరపాలన్నారు. కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, జిల్లా విద్య శాఖాధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఐసీడీఎస్ పిడి హేన సుజన హౌసింగ్ పిడి నాగరాజు, సిపిఓ రాజు, విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయన్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్

భవన వసతి సౌకర్యం లేని గ్రామ పంచాయతీ

చెట్ల కింద గ్రామసభలు నిర్వహణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పంచాయతీకి భవన వసతి లే కపోవడంతో చెట్ల కింద, షామి యానాల కిందే గ్రామ సభలు, సమావేశాలు నిర్వ హిస్తున్న వై నమిది. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం గ్రామ పంచాయతీకి గత నాలుగున్నర ఏళ్ల కిందట ఉన్న భవనాన్ని అంటే వైసిపి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత కూల్చేశారు. దాని స్థానంలో నూతన భవన నిర్మా ణం కోసం నిధులు మంజూరు చేశారు. . అయితే ని ధులు మంజూరు చేసి ఐదేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు భవ న నిర్మాణం అసంపూర్తిగానే వుండడం గమనార్హం. దాంతో ఇస్కపాలెం పంచాయతీకి భ వనం లేకుండా పోయింది. చెట్ల కింద, షామియానాల కింద ని ర్వహిస్తున్న గ్రామ సభలు, స మావేశాలు అటు వార్డు సభ్యు లకు, ఇటు ప్రజలకు తీవ్ర అసౌ కర్యంగా మారింది. అయినా సంబంధిత శాఖ అధికారుల్లో చలనం లేకపోవడం గమనా ర్హం. మండల కేంద్ర గ్రామమైన ఇస్కపాలెం పంచాయతీకి భవనం లేకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతధికారులు జోక్యం చేసుకొని పంచాయతీకి భవన వసతి ఏర్పాటు చేయాలని ఇస్కపాలెం పంచాయతీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

షామియానా కింద గ్రామ సభ జరుగుతున్న దృశ్యం

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు బిలాల్ నగర్ సచివాలయం, దూబగుంట క్లస్టర్ పరిధిలోని గృహ సారథి మతుడు చదలవాడ కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ మానుగుంట మహిధరరెడ్డి శనివారం పరామర్శించారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. గృహ సారథి సారథి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సచివాలయం గహ సారథి చదలవాడ కోటేశ్వరరావు మతి వైసిపికి తీరని లోటని పేర్కొన్నారు. కోటేశ్వరరావు పార్టీ కోసం ,జగనన్న కోసం సైనికుని వలే పని చేశారని కితాబిచ్చారు. మానవ జీవితంలో మరణం సహజమని.. విధి రాత ఎవ్వరూ మార్చలేనిదని మహీధర్ రెడ్డి పేర్కన్నారు. చిన్న వయసులోనే కుటుం బానికి దూరమైన కోటేశ్వరరావు (కుటుంబ పెద్ద) లేని లోటు తీర్చలేని దన్నారు.మృతుడు కోటేశ్వరరావు కుమారుడు, కూతురు లను ఓదార్చి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి బీమా కాకుండా రూ. 2 లక్షల ఆర్థిక సాయం చెక్కు రూపంలో మతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, పాశం కొండయ్య ,భోగిశెట్టి దత్తాత్రేయ ,చనమాల కోటేశ్వరరావు,షేక్ రహీం, మాజీ ఎయంసి ఛైర్మన్ తోకల కొండయ్య, గణేషం గంగిరెడ్డి , పల్నాటి బాలకష్ణ,మేళం నాగేశ్వరరావు, చదలవాడ జక్రయ్య ఉన్నారు.

కోటేశ్వరరావు చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి

జ్వరాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి- గుడ్లూరు :మండలంలో విజృంభిస్తున్న జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ డిఎంహెచ్ఒ డాక్టర్ ప్రియంవదా వైద్య సిబ్బందికి సూచించారు. గుడ్లూరు మండలం, పొట్లూరు లో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి డాక్టర్ పియంవదా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 328 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులు నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పదార్థాలు స్టాల్స్ ఆకటుకున్నాయి. అంగన్‌వాడీలు ఎస్కె అమీరునిన, కష్ణకుమారి, రమాదేవి పాల్గొన్నారు.

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ఐఎఫ్‌సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 4 ఏళ్ల నుంచి నిరుపేదలకు, వితంతవులకు, వికలాంగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తూ వస్తున్న ప్రతి నెలా 1వ తేదీని ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సంస్థ సెక్రటరీ షంషేర్ మాట్లాడారు. సంస్థ అధ్యక్షుడు సాజిద్, ట్రజరర్ హాఫీజ్,టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్, ఎ ఖాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయంలో వైసిపి సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు : అధికార వైసిపి సమావేశం మండల కేంద్రమైన ఉలవపాడులో సాక్షాత్తు ప్రభుత్వ కార్యాలయ భవనంలో జరిగింది. ఈనెల 11న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మండల వైసిపి సమావేశానికి సన్నాహకంగా శనివారం సాయంత్రం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఉలవపాడు లోని మూడో సచివాలయానికి చెందిన రైతు భరోసా కేంద్రంలో ఈ సమావేశం జరిగింది.వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు పోతురాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పిల్లలకు సక్రమంగా అందజేయుటలో ప్రభుత్వ ఉద్యోగుల జవాబుదారితనాన్ని పర్యవేక్షణ నిమిత్తం శనివారం కందుకూరు పట్టణంలో పలు విద్యా కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వం బాలికల, బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సమకూర్చిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు.ఎక్కువ మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో త్రాగునీరు, వాడుక నీరు కొరత లాంటి సమస్యను కమిషన్ దష్టికి తీసుకువచ్చారు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్, కంప్లైంట్ బాక్స్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ లాంటివి పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శన చేయటంలో , సుదీర్ఘకాలం బడి బయట దూరంగా ఉన్న పిల్లలను గుర్తించుటలో ,తిరిగి బడిలో చేర్పించడంలో నిర్వహణ రాహిత్యాన్ని దుయ్యపట్టారు. వెంటనే మండల విద్యాశాఖ అధికారి,డిప్యూటీ డి ఇ ఓ లను పిలిపించి బడి బయట ఉన్న పిల్లల వివరాలను తెలుసుకొని వెంటనే ఒక వారం లోపు బడిలో తిరిగి చర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిప్యూటీ డిఇఓవ శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి కే సుబ్బారెడ్డి, కె. షర్మిష్ట, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, డిసిపియు యూనిట్ నుండి డి శ్యామ్యూల్ రాజు ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న పద్మావతి

కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి : సిపిఎం

పొదలకూరులో యాత్రను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -పొదలకూరు

జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరికీ కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. మోహన్ రావు డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని విరువూరులో శు క్రవారం ప్రారంభమైన పాదయాత్ర శనివారం రెండో రోజు పొదలకూరు పట్టణంలో సాగింది. ఈ పాదయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం, తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాల్లో జరుగుతుందన్నారు. ఈనెల 13న నెల్లూరు నర్తకి సెంటర్లో జరిగే బహిరంగ సభ వద్దకు పాదయాత్ర చేరుకుంటుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కష్ణపట్నం పోర్టు, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు, పామాయిల్ ఫ్యాక్టరీతో పాటు పరిశ్రమలు ఉన్నాయన్నారు. వీటి నుంచి వచ్చే కాలుష్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న ఏకైక థర్మల్ విద్యుత్ కేంద్రం ఏపీ జెన్కో ఆధ్వర్యంలో ఉందని, దీని ప్రయి వేటీకరణకు క్యాబినెట్లో తీర్మానం చేశారని చెప్పారు. సంవత్సరకాలం గా తమ పోరాట ఫలితంగా ప్రస్తుతం ఆప్రక్రియ ఆగిందని తెలిపారు. ప్రయి వేటీకరణ జిఒను శాశ్వతంగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ నాయకులు గోగుల శ్రీనివాసులు, అల్లాడి గోపాల్, ఆలూరి తిరుపాలు, టీవీ ప్రసాద్, పొదలకూరు మండల ఇన్చార్జి కే. పెంచల నరసయ్య, గడ్డం అంకయ్య, కిన్నెర కుమార్, సిపిఎం మండల కార్యదర్శి బి. మనోహర్, డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు, మండల సిపిఎం నాయకులు గుడిమణి, వెంకటేశ్వర్లు, దాసు ఉన్నారు.

బండేపల్లి, కండలేరు కాలువ పనులు ప్రారంభించాలి

నెల్లూరు :బండేపల్లి బ్రాంచ్ కెనాల్, కండలేరు నుంచి లింకు కెనాల్ పనులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రారంభించి రబీ సీజన్లో పంట సాగుబడి చేసే రైతంగానికి సాగునీరును పుష్క లంగా అందజేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివద్ధి కోసం జరుగుతున్న సిపిఎం పాదయాత్ర మనుబోలు మండలానికి శనివారం ఉదయం చేరుకుంది. గొట్లపాలెం వద్ద ఈ పాదయాత్రకు మనుబోలు మండలం సిపిఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, దేవదానం, భాస్కర్ ఆదిశేషయ్య పముజుల నరసయ్య మాసు వెంకటేశ్వర్లు ఇతర నాయకులు, కార్యకర్తలు పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. గొట్లపాలెం వద్ద జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు మాట్లాడారు. బండేపల్లి బ్రాంచ్ కెనాల్‌కు కండ లేరు నుంచి లింకు కెనాన్ పనులను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు పుష్కలంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలని, పెట్రోల్ డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇంకా సిఐటియు జిల్లా అధ్యక్షుడు టీవీ ప్రసాద్ జిల్లా కోశాధికారి కె పెంచల నరసయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మాట్లాడారు..ఈ పాదయాత్ర మండలంలోని వడ్లపూడి, అక్కంపేట, పర్లపాడు, వీరంపల్లి ,మడమనూరు , నాయుడు పల్లి, తదితర గ్రామాలలో సాగింది. సిపిఎం నాయ కులు ఎస్ కె. షాహినా బేగం ,కాలితి రెడ్డి రవణ మ్మ, కిన్నెర కుమార్ పాల్గొన్నారు. పాల్గొన్నారు.

మనుబోలులో..

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న 28 రోజుల నుంచి ప్రతి నిమిషం ప్రజల గురించే ఆలోచిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా కందుకూరులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 25వ రోజుకు చేరాయి. దీక్ష ముగింపు సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో రూ. 3 వేలు కోట్ల అవినీతి జరిగిందని మొదట చెప్పిన వైసీపీ నేతలు, తర్వాత 370 కోట్లు అని, ప్రస్తుతం 27 కోట్లు అని రోజుకో మాట మారుస్తున్నారన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధు, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బెల్లం కష్ణమోహన్, అమరనేని రాములు, షేక్ సలాం, గుత్తా మాలకొండయ్య, పిల్లిమిట్ల ప్రసాద్, తిరుమలరావు, చిత్తారి శ్రీనివాసులు ఉన్నారు.

కందుకూరులో..

నెల్లూరు అర్బన్ :27 రోజుల నుంచి అక్రమ కేసులు బనాయించి సిఐడిని అడ్డుపెట్టుకొని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయించిన జగన్ ప్రభుత్వాన్ని 2024 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి తాడేపల్లి పరిమితం చేయాలని కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా రిలే నిరాహార దీక్షను టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడారు. సాయంత్రం ఏడు గంటలకు కాంతిలో క్రాంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో విద్యుత్ దీపాలు ఆపివేసి ఐదు నిమిషాల పాటు క్యాండిల్స్ వెలిగించి గుమ్మాల వద్ద నిలబడి నిరసన తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో 10వ డివిజన్ ఇన్‌ఛార్జ్ తిరుమల నాయుడు మూడో డివిజన్ ఇన్‌ఛార్జ్ కొత్తూరు శైలజమ్మ, టిడిపి సిటీ మహిళా అధ్యక్షురాలు కమ్మ కళ్యాణి, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఏడవ డివిజన్ ఇన్‌ఛార్జ్ దాసరి వేణుగోపాల్, కపిర రేవతమ్మ, మహిళా విభాగం పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : మండంలోని నరుకూరులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం టిడిపి నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామ టిడిపి అధ్యక్షులు ఆరికాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి కార్యదర్శి, నరుకూరు ఎంపిటిసి కొణతం రఘుబాబు మాట్లాడారు. అనంతరం "బాబు తో నేను "కరపత్రములు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పాకం వెంకయ్య, నాసిన రవీంద్ర, అన్నం రామకృష్ణ పాల్గొన్నారు.

మల్యాద్రి మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-కందుకూరు :ప్రజా ఉద్యమ నేత, సీనియర్ విలేకరి పూర్వ హాస్టల్ విద్యార్థులకు గురువు కసుకుర్తి మాల్యాద్రి మతికి సిపిఎం సంతాపం వ్యక్తం చేసింది. కందుకూరు శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1980 ప్రాంతంలో కందుకూరు లో పేద, దళిత విద్యార్థుల పై పెత్తందారీ వర్గం దాడులు చేసేదన్నారు. ఆ దుర్మార్ఘాలకు వ్యతిరేకంగా విద్యార్థులను ఐక్యం చేసి పోరాటం నడపడంలో కీలక పాత్ర పోషించారన్నారు. తన ఆటా పాటల ద్వారా వారిని అక్కున చేర్చుకొని రక్షణ కల్పిం చారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు, దళిత ఉద్యమాలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఎ గౌస్,జి.వెంకటేశ్వర్లు దాసరి రామ మూర్తి,ఎస్కె గౌస్ భాష డిఎం రాయుడు మాల్యాద్రికి ఇంటికి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మాల్యాద్రి కుటుంబాన్ని పరామర్శించిన 'ఇంటూరి'

కందుకూరు పట్టణంలోని శ్రీనగర్ కాలనీ లో సీనియర్ జర్నలిస్ట్ కసుకుర్తి మాల్యాద్రి అనారోగ్యంతో శుక్రవారం మతి చెందారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని వారి ఇంటికి వెళ్లి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, దార్ల శ్రీను, నల్లపు ఆంజనేయులు, దార్ల మాలకొండయ్య, నల్లపు మల్లికార్జున, గంటినపల్లి వేణు, నార్ల నాగభూషణం, శరత్, రామకష్ణ, కందుకూరి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు, లింగాబత్తిన మాల్యాద్రి, పూరిమిట్ల మాల్యాద్రి, మనికే మాల్యాద్రి ఉన్నారు.

సంతాపం తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఆశా వర్కర్ కృపమ్మ మృతికి సంతాపం

కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆశా వర్కర్ల మరణాలు ముమ్మాటికీ వైసిపి ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ఆరోపించారు. ఆశ వర్కర్ కపమ్మ మతికి సంఘీభావం తెలుపుతూ మండలం నరకూరు సెంటర్లో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం క్యాండిల్ ర్యాలీ జరిగింది. అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ గుంటూరు జిల్లా తాడేపల్లిలో ప్రభుత్వ ఒత్తిళ్లతో మతి చెందిన కపమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కపమ్మ మతిని పురస్కరించుకొని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మి, గుంటూరు జిల్లా కార్యదర్శి లక్ష్మి, ఆశా కార్యకర్తలు, సిఐటియు జిల్లా నాయకులను అరెస్టు చేసి తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడాన్ని అన్నపూర్ణమ్మ తీవ్రంగా ఖండించారు. ధనలక్ష్మి, లక్ష్మి తదితరులను బలవంతంగా వాహనాల్లో పోలీసులు రహస్యంగా తరలించడం దుర్మార్గమని ఆమె ధ్వజ మెత్తారు. శనివారం కపమ్మ కుటుంబానికి ఎక్స్గ్రేషియో మంజూరు అవు తుందని ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. ఆశా వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు మధుసూదనమ్మ, రేణుకమ్మ, యూనియన్ మండల కార్యదర్శి ఎస్కె మస్తానమ్మ, ఎం. కవిత, ఆటో యూనియన్ నరకూర్ సెంటర్ అధ్యక్షులు నాసిన పరశు రామయ్య, ఆకుల రఘు, కోసూరు నారాయణ, కోడూరు పిహెచ్సి చందన, శైల వరిగొండ. నాసిన హేమ, హెూసూర్ విజయమ్మ, బి. దేవసేన, నాగభూషణమ్మ, రాజేశ్వరి, సుశీల, జయ, రజియా ఉన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న నాయకులు

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి -తోటపల్లి గూడూరు

ఆరోగ్య ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ పేర్కొన్నారు. శనివారం తోటపల్లి గూడూరులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సిఎం ఉద్దేశ్యమన్నారు. అందుకోసమే జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని సుబ్రహ్మణ్యం గౌడ్ తెలిపారు. అనారోగ్యం తో బాధపడేవారిని గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు 'జగనన్న ఆరోగ్య సురక్ష అద్భు తమైన కార్యక్రమన్నారు. మాజీ జెడ్‌పిటిసి మ న్నెం చిరంజీవి గౌడ్, వైసీపీ నాయకులు పాకం ప్ర వీణ్, ఈదూరు రామాచార్యులు, ఆరోగ్య సురక్ష సర్వే వైద్య సిబ్బంది, తహశీల్దార్ లావణ్య, ఎంపిడిఒ హేమలత, ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి ఉన్నారు.

ఉలవపాడు :మండలంలోని ఆత్మకూరు సచివాలయం పరిధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి, ఎంపీడీవో, ఎంఆర్‌ఓ ,ఎంఈఓ, ,పాల్గొన్నారు. డాక్టర్ వెంకటసుబ్బయ్య ,డాక్టర్ విజయవాణి, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ రమ్య జ్యోతి మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు ,సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు,మహేష్ షిండే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ మాట్లాడారు.

పలుచోట్ల కొవ్వొత్తులతో టిడిపి నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్, శాంతి నగర్‌లో సంఘీభావ సభ, కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సర్వేచేసినా టిడిపి, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని, వైసిపికి ఘోర పరాభవం తప్పదని చెబుతున్నాయని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నారా చంద్ర బాబు నాయుడు లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తే మరో లక్షా పదిహేనువేలమందికి శిక్షణ ఇప్పించిన నారా చంద్ర బాబు నాయుడుపై ఈ దుర్మార్గపు ప్రభుత్వం అక్రమ కేసుపెట్టడం దారుణమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు ఊరందూరు సురేంద్ర బాబు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, డివిజన్ ఇన్‌ఛార్జ్ రసూల్, డివిజన్ అధ్యక్షులు పూడి ఆనంద్ బాబు, టిడిపి నాయకులు మునీర్, నందిపాటి శ్యామ్, శశిధర్, చల్లా భాస్కర్, కుమార్ హరి కుమార్, ఇజ్రాయెల్, సింహాచలం, నగిరి శేఖర్, తంజావూరు మల్లికార్జున, మారుతీ, గజరా నరేష్, సుభాష్, సుగుణా రెడ్డి, ప్రొహిత్, మొజి బాబు, కాకాని మహేష్, పూడి హితిష్ చంద్ర, బట్టా సుమన్, కరుణాకర్, బట్టా చైతన్య, జనార్ధన్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పొంగూరులో గ్రామస్తులు ఇంట్లో లైట్లు ఆపి కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించి, ఎందరో ఐటి ఉద్యోగులను తయారు చేసిన దార్శనీకుడు, విజన్ కలిగిన నాయకుడన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : వైసిపి ప్రభుత్వంలో న్యాయానికి సంకెళ్లు అంటూ రెండు చేతులు కట్టుకొని మండల టిడిపి నేతలు నిరసన తెలిపారు. శనివారం స్థానిక నరసింహ కాంప్లెక్స్ ఎదుట మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసన రిలే నిరాహార దీక్షలు 25వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సైకో పరిపాలన పోవాలని సైకిల్ అధికారంలోకి రావాలంటూ నినాదాలు చేశారు. అధికారం ఉంది కదా అని పోలీసులతో చెలగాటమాడుతున్నారని ఇది సబబు కాదన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో రాజకీయ కక్షతోనే చంద్రబాబును ఇరికించారని వైసిపిలో మంచికి మానవత్వం లేదని ఆరోపించారు. చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారంటూ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా, నల్లిపోగు నరసింహం, జల్సా యాదవ్,పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : టిడిపి జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ మేరకు కొత్తూరు మైనార్టీ నేత ఎస్.కె.ఇంతియాజ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి విచ్చేశారు. అనంతరం కొత్తూరు గ్రామస్తులతో కలిసి ఇందుకూరుపేట సినిమా హాల్ నుండి కొత్తూరు వరకు మహిళలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడిని అన్యాయంగా అరెస్ట్ చేసినా, రాష్ట్ర ప్రజల మద్దతు తమకు, తమ నాయకులకు ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అహం చల్లార్చడానికి అన్నం పుణ్యం ఎరుగని తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని వాపోయారు. తొందర్లోనే కడిగిన ముత్యంలా బయటకు తమ నాయకుడు వస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. మునగాల రంగారావు, రామచంద్రయ్య, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : వైసిపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాజకీయ కుట్రలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దీన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజల పై ఉందని మండల టిడిపి కన్వీనర్ భూలం కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాలతో మండల కేంద్రమైన కలిగిరిలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు బుజ్జం కృష్ణారెడ్డి, బండారు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు జనసేన మండల నాయకులతో కలిసి నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి మండల టిడిపి నాయకులతో జనసేన నాయకులతో రోడ్డు పై కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయగిరి పరిశీలకులు వికాస్ హరిక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, రావులకొల్లు సర్పంచ్ వెంగళ్ళ నాయుడు, రాంబాబు, వేణు, కోసూరి సురేష్, సునీలు, వెంకటకృష్ణ, మాధవ, రెడ్డ మహేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ "కాంతితో క్రాంతి" అనే కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి శాంతియుత నిరసన చేపట్టారు.

ప్రజాశక్తి-కావలి : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసనగా టిడిపి పిలుపునిచ్చిన "కాంతితో క్రాంతి" కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంసిపి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి విజయలక్ష్మి, తదితరులు పట్టణంలోని టిడిపి కార్యకర్తలందరూ తమ ఇళ్లలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కేరళలోని తిరువనంతపురంలో జరిగిన 4వ సౌత్ జోన్ పెన్‌కాక్ సిలట్ ఛాంపియన్‌షిప్-2023 పోటీలలో ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులైన యు.చిరంజీవి, ఎ. శ్రీకృష్ణ పాల్గొని స్వర్ణ పతకం, కాంస్య పతకాలు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతయ్య, సురేష్ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చిన మాస్టర్ పి.శాంతారావుకు అభినందనలు తెలియజేశారు.

వయో వృద్ధులను గౌరవిద్దాం

ప్రజాశక్తి-కావలి : సమాజంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ, సామాజిక భద్రత అని లోకేశ్వర ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వాణి కొండారెడ్డి కోరారు. వయో వృద్ధులను గౌరవించి, వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొని వచ్చినట్లు తెలిపారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా ఐదు రూ.5వేల జరిమానా విధిస్తారని తెలిపారు. నిరాదరణకు గురైన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు.

లక్షిత జయంతి వేడుకల్లో అన్నదానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : దైవదర్శనం కోసం కుటుంబం సమేతంగా రెండు మాసాలు క్రితం తిరుమల వెళ్లిన క్రమంలో చిరుత దాడికి బలైన లక్షిత చిన్నారి పుట్టిన రోజును పెట్టుకొని. లక్షిత జయంతి సందర్భంగా గుర్తు చేసుకుంటూ శనివారం అనాథ పిల్లలకు అన్నదానం, వస్త్రదానాలను లక్షిత తల్లి తండ్రులు దినేష్, శశికళ బుచ్చిలో ప్రతి చారిటబుల్ ట్రస్టు కార్యక్రమాన్ని జరిపారు. పసి బిడ్డను పోగొట్టుకున్న బాధలో సాటి బిడ్డలను తన బిడ్డలుగా భావించి మానవత్వంతో మంచి కార్యక్రమాన్ని చేపట్టడంతో పలువురు వారికి అభినందనలు తెలిపారు. దినేష్, మూగ పిల్లలు 60మందికి వేయాత నిచ్చారు. పోతిరెడ్డిపాలెంకు చెందిన లక్షిత తల్లిదండ్రులను ఘనత దక్కించిన చెప్పారు.

నవరాత్రుల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీమల్లికార్జున కామాక్షి అమ్మవారి దసరా నవరాత్రుల సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. శనివారం నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి జొన్నవాడ చైర్మన్, దేవస్థాన ఈవో అంకు ట్రస్ట్ బోర్డు మెంబర్స్ పాల్గొన్నారు.

మేరీ మిట్టీ - మేరా దేశ్

ప్రజాశక్తి-అల్లూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడిఒ ఎస్.శ్రీదేవి, తహశీల్దారు చంద్రశేఖర్ నేతృత్వంలో మేరీ మిట్టీ - మేరా దేశ్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.సెంచల వీరేంద్ర, ఎఒ పి.వెంకటేశ్వర్లు, వేముల నాగరాజు, కార్యాలయ సిబ్బంది, మండల నాయకులు, నీలం సాయి కుమార్, దండా కృష్ణారెడ్డి, బీద రమేష్, ఉటు శ్రీకాంత్, పడేటి డేవిడ్ రాజు, షేక్ ఉస్మాన్ షరీఫ్, చెంతటి కరుణాకర్, పొట్టూరు సుబ్రహ్మణ్యం, మండల సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-అల్లూరు : రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ దళిత సంఘాల సమితి నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, తహశీల్దారు చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జిల్లాలో దళిత గిరిజనులపై జరిగే అత్యాచారాలు, హత్యలు జరుగుతూ ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ద్వారా బాధితులకు రావాల్సిన పరిహారం క్రింద కొంత నిధులు ఇవ్వకపోవడం లేదని తెలిపారు. అవి దాదాపు సంవత్సరం నుంచి ఇవ్వడం లేదని తెలియజేశారు. కార్యక్రమంలో జెండా వాసు, బాపట్ల సత్యవతమ్మ, ప్రవీణ, సంధ్య, తిరుపతమ్మ, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో జనసేన పార్టీ ఆఫీస్‌లో ఎంతో కీలకపాత్ర పోషిస్తున్న "వీరమహిళ" విభాగంలో భాగంగా శనివారం వీర మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ త్వరలో కావలిలో ప్రత్యేకంగా రాష్ట్రస్థాయి వీర మహిళా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి సమ్మెట సుమన్ మాట్లాడుతూ మహిళ సమస్యలపై కూటమిగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర వనితలు చంద్రకళ, మల్లవరపు భవాని, ప్రసన్న, శశికళ, సరస్వతి, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాలని సిపిఎంకు వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం

తమ సమస్యలు పరిష్కరించాలని సంజీవనగర్ ఎస్‌సి కాలనీ వాసులు శనివారం సిపిఎం పాదయాత్ర బృందానికి వినతిపత్రం అందజేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పాద యాత్ర బృందం మండలం సంజీవనగర్ ఎస్‌సి కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రజలు తమ శ్మశానం, భూ సమస్యలను వారికి వెల్లబుచ్చారు. కాలనీలో ఎవరైనా చనిపోతే శ్మశానానికి స్థలం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. కాలనీలో ఉంటున్న 50 కుటుంబాలకు ప్రభుత్వం కుటుంబానికి ఏకరం చొప్పున ప్రభుత్వ భూమి మంజూరు చేయగా ఆ భూములకు రెవెన్యూ అధికారులు హద్దులు చూపించడం లేదని వారు వాపోయారు. కాలనీవాసులు రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని భూములను మాకు ఇప్పించాలని కోరారు. ఈ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని

సిపిఎం నాయకులకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

వారు హామీనిచ్చారు. అలాగే సోమశిల అప్రోచ్ పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అనంతసాగరం - సోమశిల రోడ్డు పూర్తిగా దెబ్బ తిన్నందున వెంటనే మరమ్మతుల చేపట్టాలని కోరారు. రాజకీయంగా రాబోవు ఎన్నికల్లో ఏ రాజకీయ నాయకులు వచ్చిన గెలిచిన తర్వాత మా పనులు చేస్తామని వాగ్దానం చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కానీ దాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి విద్యుత్ మీటర్లు పెట్టేందుకు సిద్ధంగా ఉందని దానిని వ్యతిరేకించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలను పంపిణీ చేసి పండిన పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాలలో ఇలాంటివి ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. మండలంలో పనులు లేక ప్రజలు వలసలు వెళు తున్నారని 200 రోజులు ఉపాధి హామీ పనులను కల్పించాలని రోజుకు రూ.600 కూలి ఇవ్వాలన్నారు. గ్రామాలలో లింక్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీపతి, ఎం.పుల్లయ్య, మండల కార్యదర్శి అన్వర్ బాషా, నాయకులు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : అర్ధాంతరంగా నిలిచి పోయిన సోమశిల ఉత్తర కాలువ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రామాయ పట్నం పాదయాత్ర డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 10కి పైగా మండలాలు, వందల గ్రామాలు, వేల ఎకరాలు - నీళ్లు లేక కరువుతో విలవిలాడుతున్నా యన్నారు. జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం, ఉదయగిరి నియోజకవర్గంలోని 10కి పైగా మండలాలు, వందల గ్రామాలు, వేల ఎకరాలు, ప్రజలకు సాగు, తాగునీరు లేక కరువుతో విలవిల్లా డుతున్నారన్నారు. రామాయపట్నం నుంచి బయలుదేరిన సిపిఎం పాదయాత్ర బందం ఆరవ రోజు కొండాపురం నుంచి బయలుదేరి సాయంత్రానికి కలిగిరి మండలానికి చేరుకుందన్నారు. ఆరవ రోజుకి 165 కిలోమీటర్ల పూర్తి చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక నిధులు కేటాయించి సోమశిల ఉత్తర కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు కత్తిశ్రీనివాసులు, గండవరపు శేషయ్య, ఎస్‌కె రెహనాబేగం, ఎస్‌కె.మస్తాన్‌బీ, పసుపులేటి పెంచలయ్య, సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి- ఆత్మకూరు అర్బన్ : ప్రజల ముంగిటకే వైద్య సేవలు తీసుకొచ్చిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని మురగళ్ల గ్రామంలో జెడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మురగళ్ల సర్పంచ్ పువ్వాడి హరిత, సొసైటి మాజీ అధ్యక్షులు బి.రవి కుమార్ రెడ్డి, సొసైటి మాజీ అధ్యక్షులు వి.లక్ష్మీరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని.రాజేంద్ర, సచివాలయం కన్వీనర్ టి.అశోక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవానంద్, డాక్టర్ అనూష, స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు. ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ప్రజలు తిలకించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శంగా నడుస్తూ ఆయన చేసిన సేవలను ఆదరించి ప్రజల మనసు దోచుకుంటున్న వ్యక్తి అని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దేవరబోయిన మధు, జెడ్‌పిటిసి మాలె నాగేంద్ర పేర్కొన్నారు. శనివారం మండలంలోని విరువూరు గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపిడిఒ శ్రీవిద్య, సొసైటీ ఛైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ గంగవరపు వుల్లయ్య, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలున్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకొని అడుగులు వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తహశీల్దార్ ఎం.వి. కె.సుధాకర్ బాబు, ఎంపిడిఒ రంగ సుబ్బారాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నేమళ్లదిన్నె సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రోగులకు చేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పేద ఆరోగ్యానికి భద్రత కల్పించాలని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందాన్ని అందించాలని గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తోకల రామచంద్ర వైసిపి నాయకులు పాలకొలను వెంకటరెడ్డి, వైద్యాధికారిని ఏ.స్వప్న, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ముదివర్తి గ్రామంలో శనివారం గ్రామపెద్ద వైసిపి సీనియర్ నాయకుడు కొండేటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుతకుమార్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, జెడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, సొసైటి చైర్మన్ కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల వైసిపి సీనియర్ నాయకులు తహశీల్దార్, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : అప్పసముద్రం గ్రామ పంచాయతీలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి మోదే రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్యామిలీకి రూ.12వేలు ఆదా అవుతుందని సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముందుకు దూసుకుపోతుందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏ తరహా వైద్యం అందుతుందో అదేవిధంగా స్పెషలిస్ట్ డాక్టర్లతో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో రోగులకు వైద్యం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ, వైద్యులు శివ కల్యాణ, మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, దాసరపల్లి సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఎంపిటిసి సుబహాన్, వెంగళ రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని కొలిమెర్ల ప్రభుత్వ హైస్కూల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ సుస్మితా రెడ్డి సందర్శించారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు ప్రజలకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు ఇఒపి ఆర్‌డి రమేష్, పంచాయతీ కార్యదర్శులు, డాక్టర్ శ్రీ నివాసులు రెడ్డి, వైసిపి నాయకులు ప్రసాద్ రెడ్డి, కోటయ్య, మల్లికార్జున్ నాయుడు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం వార్డులోని బృందా వనం, బజారు, చిత్తతూరివారి వీధులలో "జగనన్న సురక్ష" కార్యక్రమం నిర్వహించారు. ఎఎన్ఎం, ఆశ వర్కర్, డేటా ఆపరేటర్, విఆర్ఒ, వార్డు ఇన్‌ఛార్జి అమరావేదగిరి సుబ్బ రాయుడు గుప్తా, సచివాలయం కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, వలంటీర్లు, గృహసారథులు తదితరుల్గున్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కుడితిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ నాయుడు సురేష్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి విచ్చేసి రోగులను పరామర్శించి, వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయుడు సురేష్ మాట్లాడుతూ ప్రజలకు కార్పొరేట్ హాస్పిటల్ తరహాలో మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సీనియర్ నాయకులు మెట్టా ఉదయ్ కుమార్ రెడ్డి, మెట్టా వెంకటరమణారెడ్డి, ఎంపిడిఒ నాగేంద్రబాబు, చినిగి రవి, భానురెడ్డి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి ఇంటికి వైద్యసేవలు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి కుటుంబ సంక్షేమం కోసం, ఏర్పాటు చేసిందేనని చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. చేజర్ల మండలం పెరుమాళ్ల పాడు సచివాలయంలో జరిగిన జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని, అందరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షేక్ కరీముల్లా, డాక్టర్స్ షేక్ మొహతాబ్, నవీన్, పురుషోత్తం, సునీల్ కుమార్, జెసిఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు కొమ్మి సిద్దులనాయుడు, సర్పంచ్ తలపనేని నర్సమ్మ, అబ్బర్వర్ జమీర్ భాషా, జయంతులు నాయుడు, అజ్మీర్ భాషా, శేఖరయ్య, శ్రీధర్ నాయుడు, గణేష్, సుధీర్, ఇఒపిఆర్‌డి శ్రీనువాసులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం మంగమూరు గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ రాయి సుప్రజ ఆధ్వర్యంలో ఎంపిడిఒ వెంకట సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని ప్రజలు ఆరోగ్య సమస్యలపై స్వయంగా ఆరా తీసి, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, ఆర్‌డిఒ శీనానాయక్, ఎస్ఐ శేఖర్‌బాబు, సిఐ రాజేష్, వైస్ సర్పంచ్ రాయి వినోద్‌యాదవ్, మండల యువత నాయకులు మేకల శీను, అంకలయ్య, ఎంపిటిసి ఏకే సుందర్‌రాజ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టి, దేశంలోని అన్ని రాష్ట్రా లకు ఆదర్శంగా నిలిచారని వైసిపి మండల కన్వీనర్ పాల వల్లి మాలకొండా రెడ్డి అన్నారు. శనివారం కమ్మవారి పాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ తమ్మినేని సతీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలవల్లి మాలకొండా రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్షతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ప్రభుత్వ డాక్టర్లతో పాటు, పేరు ప్రతిష్టలు కలిగిన ప్రయివేట్ డాక్టర్లు కూడా నిరుపేదలకు వైద్యం చేస్తున్నారని తెలిపారు. ఎంపిడిఒ శ్రీధర్ బాబు, ఎంఇఒ శ్రీధర్, మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ సోమేశ్వర రావు, సిడిపిఒ పద్మజ కుమారి, జలదంకి పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసులు, లక్ష్మీ, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రవళిక, గట్టుపల్లి పిహెచ్‌సి వైద్య అధికారిని డాక్టర్ పద్మజ, ఆర్థోపెడిక్ వైద్య అధికారిని జి.పద్మావతి, (రామస్వామి హాస్పిటల్ కావలి) నాయకులు గోపాలరెడ్డి, వలంటీర్లు, మెడికల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నిరసన

ప్రజాశక్తి-అల్లూరు : సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల పరిధిలో ఆశా వర్కర్లు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడేపల్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో హఠాత్తుగా మరణించిన ఆశా వర్కర్ కృపమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని ఎపి ఆశావర్కర్స్ యూనియన్ శాంతియుతంగా చేశామన్నారు. ప్రభుత్వం నిరంకుశంగా ధర్నా నిర్వహిస్తున్న ఆశావర్కర్లను అరెస్టును నిరసిస్తున్నామ న్నారు. కృపమ్మ కుటుంబా నికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియో, ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఆశా వర్కర్లపై పనిభారం తగ్గించాలని కోరుతున్నా మన్నారు. అనంతరం ఇసుకపల్లి పిహెచ్‌సి డాక్టర్ పాండురంగనాథ్‌కి వినత పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు కంచుపాటి విజయలక్ష్మి, అల్లూరు సిఐటియు నాయకులు షేక్ రషీద్, ఇసుకపల్లి పిహెచ్‌సి అధ్యక్షురాలు రాధమ్మ, కార్యదర్శి ఎస్.సునీత మ్మ, అను రాధ, మౌనిక, సువార్త, విజయమ్మ, కళ, రాధ, తదితరులున్నారు.

అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సిపిఎం పాదయాత్రలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా సమగ్రాభివృద్ధిని కోరుకుంటూ సిపిఎం నిర్వహిస్తున్న పాదయాత్రలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. రామాయపట్నం పోర్టు ప్రాంతం నుంచి నిర్వహిస్తున్న పాదయాత్రను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రారంభించారు. ఉదయగిరి నియోజకవర్గం సీతారామపురం మండలం, బసినేనిపల్లి గ్రామం నుంచి రెండవ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభించారు. పొదలకూరు మండలం నుంచి 3వ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి ప్రారంభించారు. కందుకూరు ప్రాంతంలో మొదటి పాదయాత్ర బృందం నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.క్రిష్ణయ్య పాల్గొని మాట్లాడారు. భానుడి ప్రతాపాన్ని సైతం సిపిఎం బృందాలు లెక్కచేయకుండా రైతు సంఘాలు ఆందోళన చేస్తున్న సమయంలో లఖింపూర్ ఖేర్ ప్రాంతంలో రైతులపైకి వేగంగా కారు నడిపి ముగ్గురు రైతులు, ఒక మీడియా మిత్రుడు మృతికి సంబంధించిన కేసులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను తక్షణమే అరెస్టు చేయాలంటూ సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదికలు కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించాయి. మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును సిబిఐ అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు టిడిపి శ్రేణులు నిర్వహిస్తు న్నాయి. అయితే జిల్లాలో టిడిపి నాయకులు వినూత్నమైన రీతుల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించేం దుకు టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీని భగ్నం చేసేందుకు పోలీసులు నగరంలో 144 సెక్షన్ అమలు చేస్తు తీసు కున్న నిర్ణయాలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విఫలం చేశారు. పోలీసు చర్యలను ముందుగానే పసిగట్టిన టిడిపి నాయ కులు వారివారి ఇళ్లను వదలి వేరు వేరు ప్రాంతాల్లో రాత్రికి బస చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అదే విధంగా కార్యకర్తలను, నాయకులను సినిమా హాళ్లలో ఉంచి పోలీసు వ్యూహాలకు ప్రతి వ్యూహాలను రచించి ఆచరణ చేశారు. కొంత మందిని లాడ్జీల్లో ఉండే విధంగా శాంతి ర్యాలీ ప్రారంభించే సమయా నికి ముందుగా నిర్ణయించుకున్న ప్రాంతానికి చేరుకొనే విధంగా పక్కాగా వ్యూహరచన చేసుకున్నారు. శాంతి ర్యాలీకి పోలీసులు అనుమ తులు నిరాకరించినప్పటికీ టిడిపి నాయకులు, కార్యకర్తలు దిగ్విజ యంగా పూర్తి చేయడంతో ఆ పార్టీకి చెందిన 16మంది నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహ కార్యక్రమాలను నిర్వహించడంలో జిల్లా అధికార యంత్రాంగం తలమునకలౌతుంది. ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు జాబితాలో తప్పులు సరిచేయడం, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, ఈ విఎంలను తనిఖీలు చేయడం, నగరం, రూరల్ నియోజకవర్గాలకు సంబంధించిన బిఎల్ఒలు, సూపర్వైజర్లు, ఎఇఆర్ఒ, విఆర్ఒలకు నిర్వహించిన స్పెషల్ సమ్మరి రివిజన్ -2024 వర్క్ షాప్‌లో కలెక్టర్ పాల్గొని మార్గ నిర్దేశం చేయడం వంటి కార్యక్రమాలను చకచకా పూర్తి చేస్తున్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది సహాయ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించే అవకాశం ఉన్న సమస్యలను అక్కడనే పరిష్కరిస్తున్నారు.

వీక్షణం

కొనసాగుతున్న టిడిపి రిలే దీక్షలు

ప్రజాశక్తి-కావలి : నియోజకవర్గంలో 22,198 ఓట్లు తొలగించారని, దొంగ ఓట్లతో గెలవాలను కునే వారికి తగిన బుద్ధి చెబుతామని మాలేపాటి సుబ్బా నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో రిలే నిరాహార దీక్షలు శనివారం ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో జరిగాయి. ఈరోజుకి చంద్ర బాబు నాయుడును 29 రోజులుగా జైల్లో ఉంచారని, కనీసం ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహ రించడం దుర్మార్గమన్నారు. నియోజక వర్గంలో 22,198 ఓటర్లను తొలగించా రని, ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్లను తొలగించే హక్కు వైసిపి నాయకులకు ఎవరు ఇచ్చా రని ధ్వజమెత్తారు. బొట్లగుంట శ్రీహరి నాయుడు, మన్నవ రవిచంద్ర, సురేంద్ర, లేళ్లపల్లి సుధీర్, బాబు, దేవకుమార్, మంచాల ప్రసాద్, గుత్తికొండ కిషోర్ బాబు, కటకం రాము, అద్దంకి వెంకటేశ్వ ర్లు ఆచారి, ఏగూరి చంద్రశేఖర్, గోసు రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ తరలింపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని టిడ్కో భవనాల సమీపంలో గురువారం రాత్రి భారీగా ట్రాక్టర్లు, జెసిబిలు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్న విషయాన్ని మీడియా మాధ్యమాలలో, కొందరు మీడియా మిత్రుల ద్వారా తెలుసుకున్న సిపిఎం పట్టణ కమిటీ నాయకులు శనివారం గ్రావెల్ తవ్వకాలు జరిపిన ప్రాంతానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించి ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.సంధానీ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని నెల్లూరు - ముంబై రహదారి సమీపంలో టిడ్కో భవనాలు వెనుక వైపు ప్రభుత్వ పోరంబోకు, వాగు పోరంబోకు స్థలాల్లో మూడు జెసిబిలు, 40 ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా మట్టిని తవ్వి తరలించారన్నారు. ఈ మట్టిని సమీపంలో ముంబై రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్లాట్లకు ఈ మట్టిని తోలారని తెలిపారు. టిడ్కో భవనాల వెనుక తవ్విన ఈ గుంతలను పరిశీలిస్తే పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యా యన్నారు. టిడ్కో భవనాల సమీపంలో భారీగా తవ్వకాలు జరగడంతో ఈ ప్రదేశంలో ఇక్కడ నివాసం ఉంటున్న భవనాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అదే ప్రాంతంలో చాలాసార్లు తవ్వకాలు జరిగాయని, ఈ తవ్వకాలకు కారుకులైన వారెవరో తెలుసుకొని వారిపై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆత్మకూరులో ఇంత ఘోరం జరుగుతున్న అధికారులు పట్టించుకోకుండా పోవడం బాధాకరంగా ఉందన్నారు. అక్రమదారులపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజాఉద్యమాన్ని చేపడతామని అధికారులకు సిపిఎంగా తాము హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణమోహన్, రమణయ్య, ఖాదర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 1129 / 2019

M/s. Punjab National Bank, Kovur Branch, rep.by its **Branch Manager** - Plaintiff

Vs

K. Madhulatha - Defendant

Notice

To,
K. Madhulatha, W/o **Sasidhar,** residing at D.No.2-1505, Ramalayam Street, Venkateswara Puram, Kovur Mandalam, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే16-10-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 776 / 2020

State Bank of India, RASMEC, Vedayapalem, Nellore, rep.by its **Chief Manager** - Plaintiff

Vs

M/s. Sri Sai Vaishnavi Metal Stores, rep.by its Proprietor **Doguparthy Yugandar** - Defendant

Notice

To,
M/s. Sri Sai Vaishnavi Metal Stores, rep.by its Proprietor **Doguparthy Yugandar,** S/o **D. Sai Baba,** residing at D.No.11-3-3, Santhapeta, Nellore City.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే06-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

SPECIAL JUDGE - II
Before the Motor Accident Claims Tribunal at Chennai
M.P.No. 1 of 2023
in
M.C.O.P.No. 170 of 2021

1. Thoppeta Thirupalamma
2. Thappeta Pedda Gangi Reddy
... Petitoners / Petitioners

Versus

1. Rinku Commercial Corrier Pvt. Ltd.,
2. Go Digit General Insurance Ltd.,
... Respondents / Respondents
3. M/s. PLR Projects Pvt. Ltd.,
4. United India Insurance Co. Ltd.,
... Proposed Respondent / Respondents

Notice to Proposed Party / Respondent

M/s. **PLR Projects Pvt. Ltd.,** Inwinex Towers, No. 3B, 3rd Floor, Plot No.130, Road No.2, Banjara Hills, Hyderabad, Telangana - 500 034. ... Proposed 3rd / Respondent/3rd Respondent

Sir,
Please take notice that the above case has been posted to **04-11-2023** for your appearance, appear in person or through your pleader, failing which the matter will be decided in your absence.

Mr. M.PACHAIYAPPAN
Counsel for pettioner, Chennai.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 122 / 2020

M/s. Canara Bank, Trunk Road, Nellore, rep.by its **Chief Manager** - Plaintiff

Vs

1. **Raju Rajeswaramma** and another - Defendants

Notice

To,
D1. Raju Rajeswaramma, W/o **Raju Seshaiah,** residing at Door No.12/423, Raj Vihar Residency, Narayanaraopet, Near Guptha Park, Nellore City, SPSR Nellore District.
D2. Pakapati Ashok Kumar Reddy, S/o **Ramana Reddy,** residing at Door No.12/423, Raj Vihar Residency, Narayanaraopet, Near Guptha Park, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.